తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
12 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :




# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

## మహ్మద్ ప్రవక్త బోధనలను ఆచరిద్దాం

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహ్మద్ ప్రవక్త బోధనలను ఆచరిద్దామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని న్యూగంజ్ ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఈద్గా దగ్గర ఏర్పాటు చేసిన వేదిక వద్ద ముస్లిం సోదరులను కలిసి ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా5లో



# జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జెడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్బంగా గురువారం జడ్చర్ల ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో ఉన్న పూలే విగ్రహానికి మహబూబ్ నగర్ జెడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య పూలమాలాలు వేసి నివాళు లర్పించారు. మహిళలకు విద్య ఎంతో అవసరమని పూలే భార్య సావిత్రి బాయ్ పూలే కు విద్యా నేర్పి ఆమెను భారత దేశంలో మొదటి ఉపాధ్యాయురాలును చేసిన ఘనత పూలేకె దక్కుతుందన్నారు. జ్యోతిరావు పూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రఘుపతిరెడ్డి, ప్రశాంత్, ఉమాశంకర్, రమేష్, వెంకటేష్, పడమాటయ్య, బాలు, కృష్ణ యాదవ్, నడిమింటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రథోత్సవం రమణీయం..!

## మూడు రోజులపాటు కొనసాగిన ఉత్సవాలు

పాపన్నపేట ఏప్రిల్ 11 (జనం సాక్షి)

పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సన్ పల్లి గ్రామంలో మంగళవారం ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైన మొదటి రోజు పోచమ్మ దుర్గమ్మ భూ లక్ష్మమ్మ దేవతలకు బండ్లు తీయడం జరిగింది ప్రతి సంవత్సరం ఉగాది పండగ రోజు నుండి ఉత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగడం ఆనవాయితీగా వస్తుందని గ్రామస్తులు పేర్కొన్నార. మొదటిరోజు బండ్ల ఊరేగింపు రెండోరోజు పోచమ్మకు దుర్గమ్మకు బోనాలు తీయడం మూడవరోజు రథోత్సవం కార్యక్రమాలు ఉంటాయని గ్రామస్తులు పేర్కొన్నారు. మూడవరోజు రథోత్సవం ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ళ మధ్య యువకుల చిందులతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## జిఎం ఫోటో స్టూడియోని ప్రారంభించిన ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 11 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ఎదురుగా గురువారం జిఎం ఫోటో స్టూడియోని ట్రాఫిక్ ఎస్ఐ టి. బాలచంద్రుడు ప్రారంభించారు. ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడుకి జిఎం ఫోటో స్టూడియో యజమాని గౌస్ బాషా శాలువా కప్పి, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫోటో స్టూడియో యజమాని గౌస్ బాషాతో పాటు జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఎస్ శేఖర్, అడ్వకేట్ ప్రభాకర్, వేణు, రామకృష్ణ ,గోపి ఈశ్వర్, మధు, రంగ, మహేష్, గోవర్ధన్, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.



## వివేకానంద స్వామిని ఆదర్శంగా తీసుకోవాలి

### రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి శంకరోల రవికుమార్

**మాగనూర్ మండలం ఏప్రిల్11 (జనం సాక్షి):**

నేటి యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోల్ల రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వివేకానంద యూత్ నిర్వహించిన ఎంపీయల్ 2 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి క్రీడాకారులకు జెర్సీలను అందిజేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోల్ల రవికుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక దారుఢ్యానికి దహోదపడతాయని అన్నారు. దేశ హితం కోసం యువత ముందుండి ఓటు హక్కు వినియోగించుకుని దేశ హితాన్ని కోరే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కార్యదర్శి మంజునాథ్, యువ నాయకులు దండు బీమ్ రాజ్, కృష్ణయ్య, సాగరం మధు, అభి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పూలేకు ఘన నివాళి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి ఉత్సవము బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బిసి అభివృద్ది నారాయణపేటలో ఘనంగా జరిగింది.



కార్యక్రమములోజిల్లా బిసి అబివృద్ధి అధికారి కృష్ణమాచారి సాంఘిక సంక్షేమ అధికారి కన్యాకుమారి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు అనంతరం ఘనంగా నివాళలర్పించారు. ఈ సందర్భంగా పూలే సమ సమాజ స్థాపనకు, అగ్ర కులాల నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాదారని అన్నారు. వితంతు మహిళలకు వివాహము, తన అర్ధాంగి సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళలకు ప్రత్యేకంగా విద్యకొరకు మొట్టమొదట పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమములో హాస్టల్ వార్డెన్‌లు రేణుక, మంజుల, శివ, నరేష్, రాము, అజయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యల పరిష్కారానికి పోరాటం చేసేది ఏఐకేఎస్ మాత్రమే

**కొముురవెల్లి ఏప్రిల్ 11 (జనం సాక్షి)**

ఆల్ ఇండియా కిసాన్ సభ 88వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఏఐకేఎస్ జెండాను రైతు సంఘం మండల కార్యదర్శి బద్దిపడగ కృష్ణారెడ్డి ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా కిసాన్ సభ 1936 ఏప్రిల్ 11న ఏర్పాటు కావడం జరిగింది. జాతీయ ఉద్యమంలో భాగంగా ఆవిర్భవించిన ఏఐకేఎస్ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే మరోవైపు జమిందారులకు వ్యతిరేకంగా సంస్థానాలలో పోరాటాలు నిర్వహించి భూమిలేని పేదలకు భూములు పంచాలని కౌలు రేట్లు తగ్గించాలని అనేక పోరాటా చేసిందని ఆయన అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేకమందికి భూములు పంచిందని ఆయన అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం తీసుకోవచ్చునా నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో ఏఐకేఎస్ ముందుండి పోరాటం చేసిందని ఆ చట్టాలను విరమించుకుని మోడీ దేశరైతాంగానికి క్షమాపణ చెప్పేవరకు పోరాటం కొనసాగించిందని ఆయన గుర్తు చేశారు. రానున్న రోజులలో తెలంగాణ రైతు సంఘం మండలంలో నెలకొన్న రైతంగా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని



ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆరుట్ల దయానంద్, తాడూరి మల్లేశం పుల్లంపల్లి సాయిలు, రవీందర్, నూకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,మాజీ కౌన్సిలర్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిఆర్ సీనియర్ నాయకుడు నాగరాజ్ సరాఫ్,బిజెపి నాయకుడు మాజీ కౌన్సిలర్ సాయిబాబా కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం నారాయణపేట సివిఅర్ భవన్ లో రాష్ట్ర సలహాదారులు, మాజీ ఎంపి, ఎపి జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డిసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో తన అనుచరులతో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి వేణుగోపాల్, మాజీ ఎంపిపి సదాశివ రెడ్డి, కౌన్సిలర్ సలీం, యువజన తదితరులు పాల్గొన్నారు.



## రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం

### రైతు సంఘం జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యులు నక్క యాదవ రెడ్డి

**చేర్యాల ఏప్రిల్ 11 (జనం సాక్షి) :**

దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసేది కేవలం ఏఐకెఎస్ మాత్రమేనని తెలంగాణరైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు నక్కల యాదవ రేడ్డి అన్నారు. గురువారం చేర్యాల రైతు సంఘం కార్యాలయం వద్ద అఖిలభారత కిసాన్ సభ (ఏఐకెఎస్) దినోత్సవం సందర్భంగా రైతు సంఘం జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1936 ఏప్రిల్ 11న వలస పాలనకు, భూస్వామ్య పీడనకు, కంపెనీ



వ్యవసాయకు వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెల్లుబికిన రైతుల పోరాటం సంఘటిత పర్చే క్రమంలో ఉత్తర ప్రదేశ్ లక్నో వేదికగా అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావం జరిగింది అని అన్నారు. సాగు దారులకు భూములు పై హక్కు డిమాండ్ ను జాతీయ డిమాండ్‌గా మార్చింది అని అన్నారు. ప్రస్తుత దేశంలో కార్పొరేట్ వ్యవసాయంకు వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటంలో అఖిల భారత కిసాన్ సభ ముఖ్య భాగస్వామి అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక మూడు చట్టాలపై నిరంతరం పోరాటం వాటిని విరమించుకునే వరకు పోరాటం చేసిందని, జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ రైతు సంఘం సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆముదాల నర్సి రెడ్డి, కొంగరీ వెంకట్ మావో, కాశెట్టి అంజయ్య, బియ్య సిద్ధులు, ముస్తాల ప్రభాకర్, బావాండ్లపల్లి రమ, తిరుపతి, కిషన్, యాదగిరి, నాగరాజు, దనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

### ఈద్గా వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

**తూప్రాన్ ఏప్రిల్ 11(జనం సాక్షి):**

రంజాన్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గత 40 రోజులుగా రంజాన్ ఉపవాస దీక్షలు ముగించి పండుగను ఘనంగా జరుపుకున్నారు ఉదయం మున్సిపల్ పరిధిలోని లిఈద్గా దర్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలం ఖాన్, షరీఫ్, రబ్బానీలు మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించి ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని, ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక



కాంగ్రెస్ పార్టీ నాయకులు తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ మామిండ్ల కృష్ణ, కౌన్సిలర్‌లు రామునిగారి శ్రీశైలంగౌడ్, కోడిప్యాక నారాయణ గుప్త, పల్లెర్ల రవీందర్ గుప్త, రఘుపతి మాజీ ఎంపిపి గుమ్మడి శ్రీనివాస్, నాయకులు నందాల శ్రీధర్, మామిండ్ల శ్రీనివాస్, ముస్లిం పెద్దలు అలంఖాన్, రబ్బానీ భాయ్, షరీఫ్ భాయ్, అలీం, ఫిరోజ్, బురాన్, హమ్మథ్ బబ్లు, ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



### ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు

**రాయికోడ్ ఏప్రిల్ 11 (జనం సాక్షి)**

రాయికోడ్ మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గతించిన తమ కుటుంబస భ్యుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రైకోడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ పటేల్, ఎంపీపీ మాజీ కోఆప్షన్ నెంబర్ సాదక్ పటేల్ మండల్ యువ నాయకులు సల్మాన్ పటేల్, మాజీ సర్పంచ్ సలీం, కర్చల్ మాజీ సర్పంచ్ శంకరయ్య, షావుకారి సౌకారి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)**

జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కళాభవనంలో బలహీన వర్గాల దీన జన బాంధవుడు, సమసమాజ నిర్మాణ కృషీవలుడు, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి ప్రధాత మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ కళాభవన్లో జ్యోతిరావు పులే 197వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వసి జ్యోతిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో హజమ్మ, విజయకుమార్, శరణప్ప, లక్ష్మణ్ కృష్ణ, లింగప్ప, మాధవ్, అనిత, జే నరసింహులు, పద్మమ్మ, జైపాల్, తయప్ప, డీకే నర్సింలు, రాజు, సూర్యకాంత్, మహేష్, కృతిక్ తదితరులు పాల్గొన్నారు.



**చేర్యాల ఏప్రిల్ 11 (జనం సాక్షి):**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి రావు పూలే అని ఎమ్మార్పీఎస్ టీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా చేర్యాల అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ సంక్షేమ సంఘం, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో పులేకు ఘన ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్తాల నాగేశ్వరరావు, జి.బాబు, మల్లిగారి శ్రీనివాస్, మల్లిగారి బాబు, లింగం, రామగళ్ళ నాగరాజు, భూమిగారి దామోదర్, నవజీవన్, కర్రొల్ల విజయ్, నరేష్, ఎర్రోళ్ల రమేష్, చుంచు యాదగిరి పాల్గొన్నారు.



**సంగారెడ్డి టౌన్ (జనం సాక్షి)**

మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి వేడుకలను పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలో జ్యోతి బాబు పూలే విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళు లర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీశ్, సంబంధిత అధికారులు వివిధ సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

మహాత్మా జ్యోతి రావు పూలే ప్రతి ఒక్కరికీ ఆదర్శ ప్రాయుడని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ పేర్కొన్నారు. పూలే జయంతి వేడుకలను నారాయణపేటలోని జిల్లా బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పులేకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పట్టణ నాయకులు ,రఘు రామయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మిర్చి వెంకటయ్య, అపిరెడ్డిపల్లి రాము,సత్య రఘుపాల్తదితరులు పాల్గొన్నారు



**సదాశివపేట ఏప్రిల్ 11 (జనం సాక్షి):**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన మహా నాయకుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ అన్నారు. గురువారం పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని జ్యోతి రావుపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ చక్కల నాగరాజు అశోక్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**నర్సాపూర్, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :**

నర్సాపూర్ పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని బిజెపి, కొన్ని సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికిపూలే చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ కూడా రాజేందర్, కౌన్సిలర్ యాదగిరి, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య, రాజు,రామ్ రెడ్డి, శ్రీకాంత్, పాండురంగారెడ్డి, రవి, మేఘరాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



**మఖ్తల్ ఏప్రిల్ 11 (జనం సాక్షి)**

సమాజంలో నెలకొన్న కుల వివక్షకు వ్యతిరేకంగా కులరహిత సమాజం కోసం మహాత్మ జ్యోతిరావు బాపూలే చేసిన కృషి మరువలేనివని, ఆయన ఆశయాలు యువతకు ఆచరణీయమని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు. గురువారం ఉట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో జ్యోతిబాపూలే 197 వ జన్మదినం సందర్భంగా టీవీవీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి వి.శివకుమార్, రాజా గౌడ్, సి రమేష్, సప్పటి చిన్న నరసింహ, లక్ష్మణ్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



**మఖ్తల్ ఏప్రిల్ 11 (జనం సాక్షి)**

మక్తల్ పట్టణంలో గురువారం అంబేద్కర్ యువజన సంఘం, బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్లో సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో జె.నర్సిములు, జుట్ల శంకర్, కాచువార్ రాజు, విభిషన్, చిన్న హన్మంతు, జి.సాగర్, జుట్ల రమేష్, చింటు, చెన్నకేశవులు. నవీన్ కుమార్, హమాలి సంఘం నాయకులు జుట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



**మక్తల్, ఏప్రిల్ 11(జనంసాక్షి)**

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక మక్తల్లోని మహాత్మ పూలే చౌరస్తాలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాటి సమాజంలో వెనుకబడిన వర్గాల పట్ల అమానుషంగా ప్రవర్తించిన కుల వ్యవస్థకు వ్యతిరేకంగా జీవిత పర్యంతం వరకు పోరాడిన గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే ఆయనే నిజమైన మహాత్మా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, పట్టణ అధ్యక్షులు రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బి చంద్రకాంత్ గౌడ్, డిటిఏఫ్ నాయకులు సూర్య చంద్ర, పరంధాములు, అడ్వకేట్ దత్తాత్రేయ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలపల్లి నారాయణ, మాజీ కౌన్సిలర్ హనుమంతు, కావలి తాయప్ప, కోళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జబ్బార్ను పరామర్శించిన డాక్టర్ చిన్నారెడ్డి



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 11 జనం సాక్షి**

ఇటీవల అనారోగ్యానికి గురైనా సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి జబ్బార్ను రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి పరామర్శించారు. చికిత్స తీసుకొని ఇంటికి వచ్చిన వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ కిరణ్ చీర్ల జనార్ధన్ భాస్కర్ రాగి వేణు బాబా వినోద్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారని చీర్ల జనార్దన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

### ప్రమాద బాధితునికి ధైర్యం చెప్పిన చిన్నన్న

వనపర్తి సూర్య చంద్ర స్కూల్ రోడ్డు నందు గోపాల్ ముదిరాజ్ ఇంటిలో ప్రీజు కరెంటు సర్కులరీ ఐ ప్రిజు పేలి ఇంట్లో వాటర్ ఫిల్టర్ అనేక విలువైన వస్తువులు దగ్ధమై మూడు లక్షల ఆస్తి నష్టం జరిగింది. తృటిలో గ్యాస్ సిలిండర్ పేల కుండ పెను ప్రమాదం తప్పింది. ఇంట్లో భార్యా పిల్లలు ఉన్నారు. గురువారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి విషయం తెలుసుకొని ఆ ఇంటిని పరిశీలించారు. జరిగిన ప్రమాదం చాలా పెద్దదని ముగ్గురు ప్రాణాలు నుంచి బయటపడ్డారని భయపడవద్దని ప్రభుత్వం నుంచి సహాయం అందిస్తామని వారికి ధైర్యాన్ని చెప్పారు. వారి వెంట మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కిరణ్ కాంగ్రెస్ నాయకులు చీర్ల జనార్ధన్ భాస్కర్ రాగి వేణు బాబా వినోద్ కుమార్ ఉన్నారు



## సీనియర్ జర్నలిస్టుకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రామన్ గౌడ్

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 11 (జనం సాక్షి)**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం గద్వాల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల జిల్లా సీనియర్ జర్నలిస్టు చాగాపురం రామన్ గౌడ్ ఈద్గా వద్దకు చేరుకొని అక్కడే ఉన్న సీనియర్ జర్నలిస్టు పెద్ద ఇస్మాయిల్కు రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. అల్లా దయతో కుటుంబ సభ్యులు అందరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని రామన్ గౌడ్ ఆకాంక్షించారు.

## వాహన తనిఖీల్లో నగదు పట్టివేత

**మొత్తం 97,000/-రూ.నగదు**

**కృష్ణ ఏప్రిల్ 11 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గురువారం మండల పరిధిలోని కృష్ణ సరిహద్దు 167 రాష్ట్రాల బోర్డర్ చెక్ పోస్ట్ లో రాయచూరు నుండి నిజామాబాద్ కు వెళుతున్న హేమరెడ్డి ప్రవీణ్ కుమార్ కెఎ36పి5040 కారులో 97,000/-వద్ద పట్టుకోవడం జరిగింది అని ఎఎస్ఐ సురేంద్రబాబు తెలిపారు . పట్టుబడిన అమౌంట్ 97,000/- మొత్తాన్ని గ్రివియన్ కమిటీకి పంపించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు జిల్లాలో ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు రవాణా చేయరాదని ఒకవేళ అలాంటివి తీసుకెళ్తే సమయంలో తగు పత్రాలు కలిగి ఉండాలని, లేనియెడల వాటిని సీజ్ చేయడం జరుగుతుందని ఎఎస్ఐ సురేందర్ బాబు తెలిపారు. బాలరాజు , సాయుధ బలగాలు పాల్గొన్నారు.

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలు



**సదాశివపేట ఏప్రిల్ 11 (జనం సాక్షి):**
సదాశివపేట పట్టణ సిద్దాపూర్ హౌసింగ్ బోర్డులోని ఈదగాలో ముస్లిం సోదరులు ప్రార్ధనలు చేసుకొని గురువారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ నెలసరి రోజాలను కఠిన నియామాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించిన ముస్లింలు బుధవారం నాటి రాత్రి షవ్వాల్ నెల చంద్ర దర్శనంతో రోజాలను (ఉపవాసాలను) విరమించి రంజాన్ పండుగను సాంప్రదాయ బద్దంగా జరుపుకున్నారు. పండుగా రోజున తయారు చేసిన తీపి వంటకం అయిన షిర్ ఖుర్మాను స్వీకరించిన అనంతరం నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా మైదానంలో ఈద్-ఉల్-ఫితర్ పండుగ ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్ధనలు నిర్వహించారు. స్థానిక ఈద్గాల వద్ద మత గురువులు ఖురాన్ చదివి వినిపించిన ఖురాన్ లోని సూక్తులను అల్లాహ్ ఆదేశాలను ముస్లిం సోదరులు ఆలకించారు. దాన గుణానికి నిదర్శనంగా పేదలకు ఫీత్ర వస్త్ర దానం తో పాటు షీర్ ఖుర్మా ను పంచారు. ఇతర మతాలకు చెందిన తమ మిత్రులకు, ఇరుగు పొరుగు వారితో పరస్పరం అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సందర్భంగా పెద్దలు పిల్లలకు ఈది (నగదు రూపంలో బహుమానం) ఇవ్వడం సాంప్రదాయం. ఎక్కడ చూసిన ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ తెలుపుతూ సందడిగా కనిపించారు.

# ఈద్గలలో ప్రత్యేక ప్రార్ధనలు

**దౌల్తాబాద్ ఏప్రిల్ 11(జనం సాక్షి)**
ముస్లింల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మండల కేంద్రమైన దౌల్తాబాద్‌తో పాటు మండల వ్యాప్తంగా గురువారం ముస్లిం సోదరులు



ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం గురువు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ 30 రోజులుగా కటోర దీక్షతో ఉపవాసాలు ఉండి అల్లాను ప్రార్థించడం జరిగిందన్నారు. ఖురాన్ ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రార్థనలతో నిండిపోయిన ఈద్గాలు, మసీద్‌లు

### రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

**చేర్యాల ఏప్రిల్ 11 (జనం సాక్షి) :**
రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. పెద్దఎత్తున ప్రత్యేకప్రార్థనలు చేయడంతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఈద్గా, మసీదుల వద్ద ముస్లింలు ఉదయం నుంచే సామూహిక, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలు ఉత్సాహంగా రంజాన్ వేడకల్లో పాల్గొని ప్రార్థనలు చేశారు. తదితర ప్రాంతాల్లోని మజీద్‌లు కిటకిటలాడాయి. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ చెప్పి సంతోషాన్ని పంచుకున్నారు. నెల రోజుల ఉపవాస దీక్షకు ముగింపుపలికి ముస్లిం సాంప్రదాయ పద్దతిలో వంటకాలను చేసుకొని ఆత్మీయులు, మిత్రులతో విందు ఆరగించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి గజమాలతో ఘన సన్మానం

**చేర్యాల ఏప్రిల్ 11 (జనం సాక్షి) :**
చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన కొమ్ము రవి కాంగ్రెస్ పార్టీ చేర్యాల మండల అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బుధవారం సాయంత్రం ఆకునూరు గ్రామంలోని కొమ్ము రవి స్వగృహంలో ఆకునూర్ గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఎండీ. హైమద్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హైమద్ మాట్లాడుతూ..ఆకునూరు గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన కొమ్ము రవి నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అంచలంచలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రెండోసారి అవకాశం దక్కడం సంతోషకరమన్నారు. ఆయన ఎన్నికకు కృషి చేసిన జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కొమ్ము రవికి ఆకునూర్ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చెవిటి లింగం, ముస్త్యాల తార-యాదగిరి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు



గౌడ్, మెంటే ఉపేందర్, నీలం సన్ని, ఘనపురం వెంకటేష్, రాజు, శ్రీనివాస్, కృష్ణ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

**నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 11(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ కేంద్రంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి. ఈద్గ వద్ద ఏర్పాటుచేసిన ముస్లిం సోదరులు మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, ముస్లిం సోదరులకు పవిత్రమైన పండుగ రంజాన్, రంజాన్ అనేది ఒక మాసం, ఈ మాసంలో ముస్లిం సోదరులంతా అతి పవిత్రంగా భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారు. పండుగ అనేది ఏ మతానికి, కులానికి సంబంధించినది అయినా కావచ్చు. దాని వెనుక అద్భుతమైన



సందేశం ఉంటుంది. మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని కోరారు. మతసామరస్యాన్ని లౌకిక వాదాన్ని కాపాడేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అల్లా దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా కలిసి మెలిసి సుఖసంతోషాలతో జీవించాలని అల్లాను ప్రార్థించాను అని అన్నారు.



# చలో మెదక్ బూత్ అధ్యక్షుల సమ్మేళనం

**దౌల్తాబాద్ ఏప్రిల్ 11(జనం సాక్షి)**
మెదక్ పట్టణంలో గురువారం నిర్వహించే బూత్ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమానికి దౌల్తాబాద్ మండల పరిధిలోని గ్రామాల శక్తి కేంద్రాల ఇన్చార్జులు బూతు అధ్యక్షులు మెదక్ పట్టణానికి బయలుదేరడం జరిగిందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి అన్నారు. మనమంతా దేశ భవిష్యత్తు కొరకై మెదక్ ఎంపీగా మాధవనేని రఘునందన్ రావును గెలిపించి ముచ్చటగా మూడోసారి దేశ భవిష్యత్తు కొరకై నరేంద్ర మోడీకి బహుమతిగా మనం అందించాల్సిన సమయం దగ్గర పడుతుందని ఆయన అన్నారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల విజయ సాధన కోసం మనమంతా దౌల్తాబాద్ మండల ప్రజలంతా కమలం పువ్వుకు ఓటేసి భారీ మెజార్టీని తేవాలని మండల ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శక్తి కేంద్రాల ఇన్చార్జీలు బూత్ అధ్యక్షులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి ఎస్సై కుర్మయ్య

**మక్తల్ ఏప్రిల్ 11(జనం సాక్షి)**
పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై, భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ కురుమయ్య తెలిపారు. నర్వ మండలంలోని సమస్యత్మక గ్రామాలైన రాయికోడ్, ఫాతర్ చెడు గ్రామాలలో గురువారం సాయంత్రం కేంద్రం సాయుధ పోలీసు బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కుర్మయ్య మాట్లాడుతూ పార్లమెంటు ఎలక్షన్లో సమస్యాత్మక గ్రామాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించడం



జరిగిందని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో లోకల్ పోలీసులతోపాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు విధులు నిర్వర్తిస్తారని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, నర్వ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నేడు ఎంతో శుభదినమని, ముస్లిం సోదరులు రంజాన్ పండుగను జరుపుకొని కుల మతాలకు అతీతంగా అల్లా దయవల్ల అందరూ సుఖ సతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలను అందరూ కలిసి జరుపుకుంటే ఎంతో ఆనందంగా ఉంటుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ ఎం పి అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి, బిజెపి ఎంపీ అభ్యర్థి డికె అరుణ, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు ఎన్ పి వెంకటేష్, ఎపి మిథున్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, అవేజ్, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, రాజేందర్ రెడ్డి, పిఆర్టీయు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోని బాదేపల్లి, కావేరమ్మ పేట ఈద్గాలలో రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు .ఈ రంజాన్ వేడుకలలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 11 జనం సాక్షి**
సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగను వనపర్తి జిల్లాలో ముస్లింలు ఈద్గా, మసీదుల్లో ప్రార్థనలు చేశారు. మహమ్మద్ ప్రవక్త ఆశీస్సులతో ప్రజలందరు ఎల్లప్పుడూ సుఖ,సంతోషాలతో వర్ధిల్లాలి అని వారి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



**మల్దకల్ ఏప్రిల్ 11(జనం సాక్షి)**
మండలంలోని రంజాన్ పండుగ పురస్కరించుకొని గురువారం ఈద్గాలవద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఎల్కూరు గ్రామంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు అలింగనం చేసుకున్నారు .మల్దకల్ అమరవాయి, బిజ్జారం పాల్వాయి,మద్దెలబండ,కుర్తి రావులచెరువు,తాటికుంట తదితర గ్రామాలలో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

**శివ్వంపేట ఏప్రిల్ 11 (జనం సాక్షి):**



మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎంపీపీ కల్లూరి హరికృష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రమైన శివ్వంపేటలో గురువారం ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. దొంతి, ఈద్గా వద్ద మత గురువు సుల్తాన్ కాసిమీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జిల్లా పరిషత్ ఆప్షన్ సభ్యుడు మన్సూర్, మండల పరిషత్ కోప్షన్ సభ్యుడు లాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ దావూద్‌లకు ఎంపీపీ హరికృష్ణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, శివంపేట మాజీ సర్పంచ్, మండల నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, కొడుకుంచి శ్రీనివాస్ గౌడ్‌లు ఆ లింగం చేసుకొని రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్ గుప్త, వారాల గణేష్, మాజీ సర్పంచ్ స్వరాజ్య లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, షేక్ అలీ, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు దావూద్, అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



**దౌల్తాబాద్ ఏప్రిల్ 11(జనం సాక్షి)**
రంజాన్ పండగ ప్రేమ దయ,సౌభ్రాతృత్వం, లౌకికవాద గుణాలను పెంచుతూ మత సామరస్య పరిరక్షణకు ప్రతీకగ నిలుస్తుందని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, బీఆర్ఎస్ నాయకులు చింతకింది మంజూరు అన్నారు. గురువారం రంజాన్ పర్వదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ వారి నివాసంలో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సికిందర్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శం కావాలి



**వీపనగండ్ల, ఏప్రిల్ 11 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దర్శకుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మహనీయుల జాతర కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు స్థానిక ఎస్సై నందికర్, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రామన్న మాదిగ, యు.టి.ఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య, పార్టీలకతీతంగా, పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో కుల లింగ వివక్ష భేదాలకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందించాలని, విద్య ద్వారానే బడుగు బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆ నాటి మహనీయుడు పూలే భావించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు సంఘం వెంకటయ్య, వైయస్ వెంకటయ్య, మునికొండ గోపి, బాలీశ్వరయ్య, దయ్యం, మీసాల శరత్, డి. నాగ శేషయ్య, గద్దల రాముడు,మీసాల రాజశేఖర్, పాము రాజశేఖర్, జి రాముడు, మీసాల గంగులి, డి. కురుమయ్య, మీసాల సహదేవుడు, మొలకలపల్లి పరశురాముడు, బండారి విష్ణు, ప్రవీణ్,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మహబూబ్ నగర్‌లో బీసీ సమాజ్ కార్యాలయంలో గురువారం జ్యోతిరావు పూలే చిత్రపటానికి బీసీ సమాజ్ మహబూబ్ నగర్ కో కన్వీనర్ సవారి సత్యం, దేవరకద్ర నియోజకవర్గం కన్వీనర్ బాదురు శేఖర్ సాగర్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోరి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ నాయకులు ఆంజనేయులు సాగర్, బంగారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



### జ్యోతిరావు పూలే జయంతి వేడుకలలో పాల్గొన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని గురువారం జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన బిఆర్ఎస్ అధ్యక్షున్ని సన్మానించిన మైనార్టీ నాయకులు

**దౌల్తాబాద్ ఏప్రిల్ 11(జనం సాక్షి )**



బిఆర్ఎస్ మండల అధ్యక్షునిగా ఎన్నికైన జిల్లా కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ రహీమొద్దిన్ మైనార్టీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ సమయం నుండి పార్టీలో పనిచేసిన మైనార్టీ నేతకు మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షుడు దుబ్బాక శాసన సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంద్, మోసిన్, అజార్, ఫహీం, ఇర్ఫాన్, షోయబ్, అక్రమ్, అబెద్ హుస్సేన్ తదితరులున్నారు.

## 28.25 టన్నుల పిడిఎఫ్ బియ్యం పట్టివేత

**తూప్రాన్ ఏప్రిల్ 11(జనం సాక్షి):**
హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు వెళ్తున్న 28 టన్నుల పిడిఎఫ్ బియ్యం లారీని తూప్రాన్ టోల్గేట్ వద్ద పట్టుకున్నట్లు ఎస్సై శివానందం తెలిపారు. ఆటోలో 25 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు స్వాధీనం చేసినట్లు తెలిపారు. డ్రైవర్ నీరజ్ కుమార్ బియ్యం యజమాని భాస్కర్ రెడ్డి చింతయ్యలపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.

**రాయికోడ్ ఏప్రిల్ 11 జనం సాక్షి**
రాయికోడ్ మండల్ మామిడిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రంజాన్ పర్వదిన సందర్భంగా మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి రంజాన్ శుభా కాంక్షలు తెలపారు.

